**ఐ.యన్.సి.ఇ.కోపరేటివ్ సొసైటీ సర్క్యులర్ నెం. 12/2023-24**

# తేది.28-03-2024న ప్రతినిధులతో మహజనసభ !
# మార్చి 14న స్కూల్ ఆర్.డి 4.11 కోట్ల రూపాయలు చెల్లింపు!
# డిఆర్‌బిఎఫ్ సహాయం రూ.3 లక్షలకు పెంపు !
# సొసైటిలో ఫిక్సడ్ డిపాజిట్ చేయండి! అధిక వడ్డీ పొందండి!

గౌరవ సభ్యులారా!

**- ఐ.యన్.సి.ఇ.కోపరేటివ్ సొసైటీ**

మన సొసైటి 2023-24 సంవత్సరపు ద్వితీయార్థ మహజన సభను తేది 28-3-2024న గురువారం సాయంత్రం గం॥5:45 ని॥ లకు బొట్టా నరసింగరావు విజ్ఞాన కేంద్రం కాన్ఫరెన్స్ హాల్, పరమేశ్వరి థియేటర్ వెనుక వైపు, హైవే రోడ్‌లో, కంచరపాలెం, విశాఖపట్టణంలో జరుపుటకు పాలకవర్గం నిర్ణయించింది.

<u>మహజనసభ ఎజెండా :</u> **1) సంతాప తీర్మానం. 2) కార్యదర్శి నివేదిక. 3) 2024-25 ఆర్థిక సంవత్సరపు ప్రతిపాదిత బడ్జెట్‌ను ఆమోదించుట. 4) ప్రమాద, ఆరోగ్య భీమా పథకాలు కొనసాగించుట. 5) డిఆర్‌బిఎఫ్ సహాయాన్ని మూడు లక్షలకు పెంచుట. 6) స్కూల్ ఆర్.డిలను కొనసాగించుట. 7) విద్యా ప్రోత్సాహక బహుమతులను కొనసాగించుట. 8) బకాయిదారుల పై చర్యలు. 9) అధ్యక్షుని అనుమతితో ఇతరములు.**

మహజనసభకు ప్రతినిధులందరూ తప్పక హాజరు కావాలని కోరుతున్నాము. మహజనసభ నివేదికను సభ్యులందరకూ ఆయా యూనిట్లు, సెంటర్లు/ డిపార్టుమెంటులలో అందజేయడం జరుగుతుంది. నివేదికను చదివి పరిశీలించి ఏమైనా సలహాలు సూచనలు ఉన్నయెడల తేది.26-03-2024 లోగా సొసైటి కార్యాలయానికి వ్రాతపూర్వకంగా గాని ఇమెయిల్ incecs@gmail.com ద్వారా గాని తెలియజేసిన యెడల వారికి మహజనసభలో వివరణ ఇచ్చుటకు వీలు కలుగుతుంది. మన ప్రతినిధులకు, సభ్యులకు సహకార సంఘాల మీద అవగాహన కలిగించుటలో భాగంగా సొసైటిలు చేసే సేవలు, వాటి అవసరం మరియు ప్రాముఖ్యత గురించి తెలియజేయాలని భావించి తేది 28-03-2024న సాయంత్రం 7 గంటలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవనీయులు శ్రీమతి టి. ప్రవీణ గారు, జాయింట్ రిజిస్ట్రారు, జిల్లా సహకారశాఖ అధికారి వారిని ఆహ్వానించడం జరిగింది. వారు కూడా వస్తామని మనకి తెలియజేశారు.

<u>స్కూల్ ఆర్.డి :</u> సొసైటి గత 32 సంవత్సరాల నుండి సభ్యుల పిల్లల చదువులకు సహాయకారిగా స్కూల్ ఆర్ డి పథకాన్ని అమలు జరుపుతున్నది. ఈ పథకంలో చేరిన వారికి 1 శాతం వడ్డీని అధికంగా చెల్లిస్తున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మెచ్యూరిటీ అయిన ఆర్ డి పేమెంట్‌ను తేది 14-03-2024న సభ్యుల ఖాతాలకు పంపించే ఏర్పాట్లు చేస్తున్నాము. ఈ పథకం యొక్క రికవరి ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెల జీతంలో మొదలయ్యి జనవరి నెల జీతం వరకు అనగా 10 నెలలు రికవరీలు చేయుట జరుగుతుంది. దీనిపై 8 శాతం వడ్డీని కలిపి సభ్యుల ఖాతాలకు పంపిస్తున్నాము. సభ్యులు వారి యొక్క ఖాతాలను సరిచూసుకుని ఏమైనా తేడాలు ఉంటే సొసైటిని సంప్రదించగలరు.

ఈ పథకాన్ని రాబోయే ఆర్థిక సంవత్సరంలో కూడా కొనసాగించాలని పాలకవర్గం నిర్ణయించింది. సభ్యులు కనీసం నెలకు రూ.500/- నుండి రూ.6,000/- లకు మించకుండా డిపాజిట్ చేసుకొనవచ్చును. ఈ పథకంలో ఇప్పటికే ఉన్నవారు కొనసాగుతారు. ఎవరైనా పథకంలో ఉన్న సభ్యులు విరమించుకోవాలనుకొనేవారు, కొత్తగా చేరాలనుకొనేవారు లేదా రికవరీ పెంచాలనుకొనేవారు లేదా తగ్గించుకోవాలనుకొనేవారు తేది 30-03-2024 లోగా సొసైటి కార్యాలయానికి వ్రాతపూర్వకంగా తెలియజేయాలని కోరుచున్నాము. సభ్యులు ఈ పథకంలో చేరటం ద్వారా ప్రయోజనం పొందగలరు.

<u>**డిఆర్‌బిఎఫ్ (DRBF) :**</u> ఈ పథకానికి ప్రస్తుతం ప్రతి నెల సభ్యులు రూ. 250/- లు చెల్లిస్తున్నారు. ప్రస్తుతం దీని ద్వారా మరణించిన సభ్యుని కుటుంబ సభ్యులకు రూ. 2,00,000/-ల ఆర్థిక సహాయం అందిస్తున్నాము. డిఆర్‌బిఎఫ్ మరణ సహాయాన్ని పెంచే అవకాశాలు పరిశీలించమని ముగ్గురు సభ్యులతో కమిటి వేసిన సంగతి సభ్యులకు తెలిసిన విషయమే. కమిటి చేసిన సూచనల మేరకు ప్రస్తుతం చెల్లిస్తున్న నెలవారి రుసుము 250 రూపాయలను పెంచకుండానే, మరణ సహాయాన్ని 3,00,000 (మూడు లక్షలు) రూపాయలకు పెంచాలని పాలకవర్గం నిర్ణయించింది. అలాగే ఈ పథకంలో అంతర్భాగంగా ఉన్న రుణమాఫీ పథకాన్ని కొనసాగిస్తూనే, మరణ సహాయ పథకాన్ని (డిబిఎఫ్) ఇందులో అంతర్భాగం చేయాలని కమిటి కొన్ని సూచనలు చేసింది. డి ఆర్ బి ఎఫ్ సహాయం పెంపును మహజనసభలో ఆమోదం పొందిన అనంతరం తేది 01-04-2024 నుండి అమలు చేయడం జరుగుతుంది.

<u>ఫిక్సెడ్ డిపాజిట్లు :</u> స్కూల్ ఆర్ డి పేమెంట్లుతో పాటు అవసరమైన వారికి లోన్లు సకాలంలో ఇచ్చుటకు నిధులు అవసరం ఉన్నది. అందుకే ఫిక్సెడ్ డిపాజిట్లు సేకరించాలని పాలకవర్గం నిర్ణయించింది. సభ్యులు వారి దగ్గర ఉన్న మిగులు నిధులను సొసైటీలో ఫిక్సెడ్ చేసుకొని అధిక వడ్డీ పొందడంతో పాటు సహచర సొసైటి సభ్యులకు ఆర్థిక సహకారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. సొసైటికి సరిపడు అవసరమైన నిధులు చేరిన వెంటనే డిపాజిట్లను నిలుపుదల చేయడం జరుగుతుంది. సభ్యులు దీనిని గమనించగలరు.

**అభినందనలతో... పాలకవర్గం తరపున**

**యడ్ల అంజని రాజేష్, కార్యదర్శి**

**ఐఎన్‌సిఇ కోపరేటివ్ సొసైటి**

విశాఖపట్టణం

**13-03-2024**

# INCE COOPERATIVE SOCIETY CIRCULAR NO.12 /2023-24

## GENERAL BODY MEETING WITH REPRESENTATIVES ON 28-03-2024 !
## PAYMENT OF RS. 4.11 CRORE SCHOOL RD ON 14 MARCH 2024 !
## DRBF BENEFIT ENHANCED TO RS.3 LAKHS !
## MAKE FIXED DEPOSITS IN SOCIETY! TO GET THE HIGHER INTEREST

**Dear Hon'ble members!** **- Ince Cooperative Society**

The board of management has decided to hold the second Bi-annual general body meeting of our society for the year 2023-24 on 28-03-2024 (Thursday) evening at 5:45 PM at Botta Narasinga Rao Vignana Kendram Conference Hall( BNR Bhavan), Behind Parameshwari Theatre, Highway Road, Kancharapalem, Visakhapatnam.

**AGENDA OF THE GENERAL BODY: 1) Condolence message. 2) Secretary's report. 3) To approve the proposed budget for the financial year 2024-25. 4) Continuation of accident and medical claim insurance schemes. 5) Enhancement of DRBF Benefit to three lakhs. 6) continuation of School RD. 7) Continuation of Education merit scholarships. 8) Actions on defaulters. 9) Other points if any with the permission of the President.**

We request that all the delegates attend the General body meeting. The report of the general body meeting will be handed over to all the members in their respective units, centres/departments. After reading the report, if there are any suggestions, they may be communicated in writing to the office of society or through email incecs@gmail.com by 26-03-2024 so that it would be feasible to explain in the General body meeting.

An awareness program was organized on 28-03-2024 at 7 pm to educate our delegates and members about the services rendered by the societies and awareness of cooperative societies. Mrs. T. PRAVEENA, the Joint Registrar, and the District Cooperation Officer are invited as chief guests for this program They have assured us that they are attending.

**SCHOOL RD (SRD) :** For the past 32 years, the society has been running the School RD scheme to support the members for their children's education. An additional 1 percent interest is paid to those who join this scheme. Arrangements are made for payment of matured RD amount and it will be credited to members account on 14-03-2024. The recovery of this scheme is made for 10 months i.e., from the salary of April month and till the salary of January month. An Interest of 8 percent was added to the contribution amount and will be paid to employees. Members have to confirm their accounts and contact the society if there are any discrepancies. The board of management has decided to continue this scheme in the next financial year as well. Members can deposit a minimum of Rs.500/- to Rs.6,000/- per month. Those who are already in this scheme will continue. Any members who wish to withdraw from the scheme, wish to join or wish to increase or decrease the recovery are requested to inform the Society office in writing by 30-03-2024. Members can enjoy the benefit of joining this scheme.

**DRBF :** Currently an amount of Rs. 250/- is being collected as a subscription and the family members of the deceased member will receive Rs. 2,00,000/- as financial assistance by this scheme. It is known to the members that DRBF has formed a three-member committee to look into the possibilities of increasing the death benefit. As per the recommendations of the committee, the board decided to enhance the death grant to Rs 3,00,000 (three lakhs) without increasing the existing monthly subscription of Rs 250. Also, while continuing the loan waiver scheme which is an integral part of the scheme, the committee made some suggestions to make the Death Benefit Scheme (DBF) an integral part of it. The increase in DRBF assistance will be implemented from 01-04-2024 after approval in the general body meeting.

**Fixed Deposits:** For timely disbursement of loans to those who are in need along with school RD payments we need funds for which the board of management decided to collect fixed deposits. We request the members to invest their surplus funds in the society get high interest and provide financial support to fellow society members. Collection of Fixed Deposits will be stopped as soon as the society receives sufficient funds. Members are requested to notice this.

**Regards...**
**On behalf of the board of management**
**Y A Rajesh, Secretary**
**INCE Cooperative Society**

**Visakhapatnam**
**13-03-2024**